# <u>స్థాయీ సంఘు సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘు సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.22-10-2022 శనివారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 20-10-2022. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/134- ది.24-09-2022 శనివారం జరిగిన స్థాయీ సంఘు సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/135- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చిన్న చిన్న వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి క్లీనింగ్ కొరకు 2000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను – 3 నెం. లు, 6000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను - 1 నెం. లను కృష్ణా జిల్లా యస్. సి, యస్. సి. సొసైటీ లిమిటెడ్ (యస్. సి. కార్పోరేషన్ వారు) సఫాయి కర్మచారి లబ్దిదారులకు NSKFBC 2016–2017 పధకం క్రింద మంజూరు చేసి, వాటిని 5 సంవత్సరముల కాలం పాటు అద్దె ప్రాతిపదికన వినియోగించుటకు ట్రై పార్టీ ఒడంబడిక చేసుకొనబడినది. సదరు ఒడంబడికపై గౌరవనీయులైన స్థాయి సంఘుము వారు 11 నెలలు వినియోగించుటకు SCR No.SC/2020-2021/14/86, తేది.07-10-2021న ఆమోదించినారు.

కావున స్థాయి సంఘుము వారి ఆమోదము ప్రకారముగా వాహనాల యొక్క అద్దె ప్రాతిపదికన వినియోగించు కాల పరిమితి తేది.30-09-2022 నకు ముగియచున్నందున, అధికారుల ఆదేశాల మేరకు మరియొక 11 నెలల కాలం పాటు 2000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను – 3 నెం.లు మరియు 6000 లీటర్ల సామర్ధ్యం కలిగిన సక్షన్ కమ్ జెట్టింగ్ వాహనాలను – 1 నెం.లను అద్దె ప్రాతిపదికన వినియోగించుటకు అంచనాలను తయారు చేయడమైనది.

| *Sl. No.* | *Name of the Safai Karmachari Group* | *Type of Vehicle* | *Monthly Hire Charges including EMI, Salaries, Maintenance and Margin Rs.* | *Period* | *Total Amount Rs.* |
|---|---|---|---|---|---|
| 1 | Damini Safai Karamchari Group | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |
| 2 | Amruthavarshini Safai Karamchari Group | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | Kavyasri Safai Karamchari Group, Vijayawada | 2000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,05,000/- | 11 Months | 11,55,000.00 |
| 4 | V.Suresh & Others | 6000 Ltrs Capacity Suction-Cum-Jetting vehicle | 1,34,000/- | 11 Months | 14,74,000.00 |
| | | | | **TOTAL** | **49,39,000.00** |

కావున పైన తెలిపిన లబ్దిదారుల గ్రూప్ ల నుండి వాహనములను అద్దె ప్రాతిపదికన మరియొక 11 నెలల కాలానికి వినియోగించుటకు అందు నెలవారీ అద్దె ఛార్జీలు, ఇఎంఐ, జీతాలు, నిర్వహణ మరియు మార్జిన్ లతో కలిపి 4 వాహనాలకు గాను అగు మొత్తము వ్యయము రూ.49,39,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ నిధుల నుండి చెల్లించుటకు మరియు వాహనములకు అవసరమగు ఇంధనమును విజయవాడ నగరపాలక సంస్థ నుండి ఇచ్చుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్ .సి. వి1- 101415/2019)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.88, తేది.29-08-2022 నందు వాయిదా వేయడమైనది & స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.110, తేది.24-09-2022 నందు వాయిదా వేయడమైనది)***

3/136- మధురానగర్ రైవస్ కెనాల్ బండ్ ప్రక్కన విజయవాడ నగరపాలక సంస్థచే నిర్మించబడిన కర్మల భవనమును 3 సం.ల కాలమునకు లీజుకు ఇచ్చుటకుగాను ది.20-07-2022న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.22-07-2022న ప్రజాశక్తి దినపత్రిక సిటీ ఎడిషన్ నందలి ప్రకటనను అనుసరించి ది.11-08-2022న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన ముగ్గురు టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వరుస నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన ఆఫ్ సెట్ వేల్యూ రూ. | సీల్డు టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. |
|---|---|---|---|---|---|
| 1 | ముమ్మారెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరరావు | 6,86,090/- | 9,08,888/- | 12,00,000/- | 1,71,600/- |
| 2 | పి.వెంకటేశ్వరరావు | 6,86,090/- | 10,11,500/- | -- | 1,71,600/- |
| 3 | బి.శివ హారిక | 6,86,090/- | 8,22,155/- | 11,95,000/- | 1,71,530/- |

శ్రీ ముమ్మారెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరరావు టెండరుదారుడు బహిరంగ వేలము నందు హెచ్చు మొత్తముగా రూ.12,00,000/-లు ఆఫర్ చేసి యున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన మొత్తమునకు రూ.5,13,910/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు. శ్రీ ముమ్మారెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరరావు, విజయవాడ వారు పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున మధురానగర్ నందలి రైవస్ కెనాల్ బండ్ ప్రక్కన గల కర్మల భవనమును సంవత్సరమునకు రూ.12,00,000/- మరియు అమలులో ఉన్న GST 18% తో కలిపి చెల్లించు

పద్ధతిపై లీజుకు ఇచ్చుటకు గాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-111985/2022)

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.125, తేది.24-09-2022 నందు వాయిదా వేయడమైనది)*

4/137- నగరపాలక సంస్థ ఆధ్వర్యములో నిర్వహించుచున్న కమర్షియల్ పార్కు అనగా రాజీవ్ గాంధీ పార్కు ప్రవేశ రుసుము ది.24-11-2010 నుండి పెద్దలకు రూ.10/-లు మరియు పిల్లలకు రూ.5/-లు మరియు పార్కింగ్ నిమిత్తము 2 వీలర్ కు రూ.10/-లు మరియు 4 వీలర్ కు రూ.30/-లు వసూలు చేయుట జరుగుచున్నది.

ప్రస్తుతము పెరిగిన జీత భత్యములు, ఇతర ఆట పరికరముల నిర్వహణ, క్రొత్త హంగులు అనగా విద్యుద్దీప అలంకరణ, గ్రీనరీ అభివృద్ధి, క్రొత్త ఆట పరికరముల ఏర్పాటు మొదలైన కారణముల వలన పార్కుల యొక్క నిర్వహణ వ్యయము గడిచిన 12 సంవత్సరాలలో పెరిగియున్నది. కనుక పెరిగిన ఖర్చుల నిమిత్తము పార్కుని సందర్శకుల అభిరుచుల మేరకు పార్కుని రోజువారీగా అందంగా నిర్వహించుటకు సదరు పార్కు ప్రవేశ రుసుము పెంచవలసియున్నది.

కావున కమర్షియల్ పార్కు అనగా రాజీవ్ గాంధీ పార్కు ప్రవేశ రుసుము పెంచిన కొత్త రేట్లు ప్రకారము పెద్దలకు రూ.20/-లు మరియు పిల్లలకు రూ.10/-లు మరియు పార్కింగ్ నిమిత్తము 2 వీలర్ కు రూ.20/-లు మరియు 4 వీలర్ కు రూ.50/-లు వసూలు చేయబడును. మరియు కెమెరా కు రూ.20/-లు వీడియో కెమెరా కు రూ.100/-లు మాత్రం పాత రేట్లు ప్రకారమే వసూలు చేయబడును. సందర్శకులకు సౌకర్యార్ధం ఉదయం గం.9-00 ల నుండి రాత్రి గం.9-30 ని.ల వరకు పై తెలిపిన రాజీవ్ గాంధీ పార్కు తెరచి ఉంచు నిమిత్తము పై తెలిపిన పెంచిన ప్రవేశ రుసుములు వసూలు చేయుటకు మరియు పార్కులో పెంచియున్న సందర్శన వేళలు ది.28-09-2022 స్థాయీ సంఘము వారి అనుమతికి లోబడి ముందస్తుగా ఆమోదించిన గౌ. మేయర్ గారి చర్యను ర్యాటిఫై చేయు నిమిత్తము స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.H1-118053/2022)

5/138- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న కృష్ణలంక 22వ డివిజన్ నందు ఉన్న ధోభీఖానా లో రజకులు వారి పనులు చేసుకునేందుకు వీలుగా వారికి 30 సంవత్సరాలు క్రితం రేకుల షెడ్డు ఏర్పాటు చేసియున్నారు. ప్రస్తుతం ఆ షెడ్ పాతబడిపోయి ఉపయోగకరంగా లేనందున దానికి మరమ్మతులు చేసి మరియు అక్కడ టాయిలెట్స్ కూడా నిర్మించామని డివిజన్ కార్పోరేటర్ గారు ఎగ్జిక్యూటివ్ అధికారి వారిని కోరియున్నారు మరియు ఈ విషయమును కౌన్సిల్ ముందు ఉంచడమైనది. ఇందు నిమిత్తము C.R.No.MC/2022-23/229, ది.17-08-2022 నందు షెడ్ మరమ్మతు పనులను పూర్తి చేయుటకు ఆమోదము తెలిపియున్నారు. కావున డివిజన్ కార్పోరేటర్ గారు మరియు అక్కడి స్థానికుల కోరిక మేరకు వీలైనంత త్వరగా షెడ్ మరమ్మతు పనులు పూర్తి చేయాలని వారు అభ్యర్థిస్తున్నారు.

ఇందు నిమిత్తము ఎగ్జిక్యూటివ్ అధికారివారు పరిశీలించి త్వరగా అంచనాలు తయారు చేయవలసినదిగా అధికారులను ఆదేశించియున్నారు. కావున ఎగ్జిక్యూటివ్ అధికారివారు ఆదేశములను అనుసరించి షెడ్ మరమ్మతులు చేసి మరియు అక్కడ టాయిలెట్స్ నిర్మించడానికి గాను అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ

నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Providing GI colour coated sheet and Flooring at Existing Dhobi Ghat shed in Bramarambapuram in Division No.22. | 27.25 |
| | **Total** | **27.25** |

కావున, పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.27.25 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.EE-III- 117060/2022)

6/139- ఆంధ్ర రీజియన్ లోని మునిసిపాలిటీలు మరియు మునిసిపల్ కార్పోరేషన్ లకు (నెల్లూరు మరియు విశాఖపట్నం మునిసిపల్ కార్పోరేషన్ లు మినహా) సంబంధించిన ఉద్యోగుల సర్వీసుకు సంబంధించిన కేసులను గౌరవ హై కోర్టు నందు వాదించుటకు గాను శ్రీ కె. శ్రీధర మూర్తి, అడ్వకేట్ గారిని స్టాండింగ్ కౌన్సెల్ గా మూడు (3) సంవత్సరములు లేక వారి సర్వీసు రద్దు పరచువరకు ఏది ముందైతే అప్పటి వరకు నియమించుచూ వారికి G.O.Rt.No.17, Law (G) Department, dt.02.02.2022 ప్రకారము అడ్వకేట్ ఫీజు చెల్లించవలసినదిగా నిర్దేశిస్తూ జారీచేసిన G.O.Rt.No.105, Law (G) Department, dt.04.05.2022 ను రికార్డు చేసిన కౌన్సిల్ వారి తీర్మానము CR.No.MC/2022-2023/144, dt.17.08.2022 ను చదవడమైనది.

శ్రీ కె. శ్రీధర మూర్తి గారిని స్టాండింగ్ కౌన్సెల్ గా నియమించిన తదుపరి, వారికి అప్పగించవలసిన కేసు రికార్డు లను అప్పగించిన తదుపరి వారు తేది.13.07.2022న గల లేఖ నందు సర్వీస్ కు సంబంధించిన కేసులు ఇతర కేసుల లోని అంశముల కంటే విస్తృతమైన రీతిలో ఎక్కువ కాలము కేసులకు హాజరు కావలసి యున్నందున క్రింది పట్టికలో తెలిపిన విధముగా ఫీజులు నిర్ణయించవలసినదిగాను లేదా G.O.Rt.No.17, Law (G) Department, dt.02.02.2022 నందు నిర్దేశించిన ప్రకారము రిటైనర్ ఫీజు చెల్లించవలసినదిగాను అట్టి సందర్భములో కంటెంప్ట్ కేసులు, లీగల్ ఒపీనియన్ ఫీజు మరియు ఇతర కేసులు నూతనముగా దాఖలు చేయువానికి విడిగా ఫీజు చెల్లించవలసినదిగా కోరినారు.

| **వరుస నెం.** | **ఫీజు నిర్ణయించకోరిన అంశము** | **శ్రీ కె. శ్రీధర మూర్తి, M.S.C. వారు నిర్ణయించకోరిన ఫీజు ఒక కేసు కు** | **ప్రస్తుతము శ్రీ యం. మనోహర్ రెడ్డి M.S.C. గారికి చెల్లించుచున్న ఫీజు ఒక కేసుకు** | **శ్రీ కె. శ్రీధర మూర్తి, M.S.C. గారికి చెల్లించుటకు ప్రతిపాదించిన ఫీజు ఒక కేసుకు** |
|---|---|---|---|---|
| 1. | నూతనముగా దాఖలైన కేసు | 10,000/- | 7,500/- | 7,500/- |
| 2. | పెండింగ్ లో ఉండి పూర్వపు MSC నుండి ప్రస్తుత MSC కి బదిలీ అయిన కేసుకు. | 5,000/- | 5,000/- | 5,000/- |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | లీగల్ ఒపినియన్ | 5,000/- | 5,000/- | 5,000/- |
| 4. | కంటెంప్ట్ కేసులకు | 15,000/- | 15,000/- | 15,000/- |
| 5. | నూతనముగా VMC దాఖలు చేసిన కేసులలో ఫైలింగ్ ఛార్జీలు | 5,000/- | వారు కోరిన విధముగా | 5,000/- |
| 6. | అడ్వకేట్ జనరల్ వారు హాజరయిన కేసులలో Assisting Counsel ఫీజు | నిబంధనల ప్రకారము | నిబంధనల ప్రకారము | నిబంధనల ప్రకారము |

కావున, ప్రస్తుతము శ్రీ యం. మనోహర్ రెడ్డి, M.S.C. వారికి స్థాయీ సంఘము వారి తీర్మానం నెం. 2020-2021/3/75, తేది.07.10.2021 ప్రకారము ప్రస్తుతము చెల్లించుచున్న ఫీజులను దృష్టిలో ఉంచుకొని పై పట్టికలోని ఐదవ కాలమ్ లో ప్రతిపాదించిన విధముగా ప్రస్తుతము సర్వీసుకు సంబంధించిన కేసులు వాదించుచున్న శ్రీ కె. శ్రీధర మూర్తి గారికి ఫీజులు చెల్లించుటకు గాను స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్ సి. ఎల్3. 109372/2022)

7/140- శ్రీమతి కొప్పిశెట్టి భవాని గారు తన అర్జీ నందు తన భర్త గారైన శ్రీ కొప్పిశెట్టి శివ కుమార్, టైమ్ స్కేల్ యన్.యమ్.ఆర్. కోడ్ నెం.6602 విజయవాడ నగరపాలక సంస్థ లోని AEE-8 ఇంజనీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:16-08-2022న మరణించినారని తన భర్త గారికి రావలసిన డెత్ బెనిఫిట్స్ ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు శ్రీ కొప్పిశెట్టి శివ కుమార్, టైమ్ స్కేల్ యన్.యమ్.ఆర్. వారు AEE-8 ఇంజనీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:16-08-2022న మరణించినందున 1) మరణ ధృవీకరణ పత్రము, జనన, మరణ రిజిస్ట్రారు, గ్రామపంచాయితీ, ప్రసాదంపాడు, విజయవాడ రూరల్ వారిచే జారీ చేయబడినది. 2) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ ను, విజయవాడ (నార్త్), తహసిల్దార్, విజయవాడ రూరల్ వారిచే జారీ చేయబడినది (నెం. GWSB 71654421, అప్లికేషను నెం.FMC220905048313, తేది:16-09-2022) 3) ది:16-09-2022 & 24-09-2022న గల ఫ్యామిలీ మెంబర్స్ నోటరీ అఫిడవిట్స్ మొదలుగు సర్టిఫికెట్స్ అన్నీ అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees ది:25-11-1993నకు ముందు అపాయింట్ కాబడిన యెడల మరియు వారు సర్వీసులో ఉండి చనిపోయినచో ఈ దిగువ పేర్కొన్న మరణ లాభములు చెల్లించుటకు సదరు జి.ఓ.నందు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

1) మట్టిఖర్చులు -రూ. 15,000/-
2) ఎక్స్ గ్రేషియా - రూ.2,00,000/-

సదరు మరణించిన ఉద్యోగి ది:01-05-1991న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది అనగా ది:25-11-1993కు పూర్వము. కావున, వారికి సదరు జి.ఓ. ప్రకారము పైన తెలిపిన మరణ లాభములు మరణించిన శ్రీ కొప్పిశెట్టి

శివ కుమార్ భార్య అయిన శ్రీమతి కొప్పిశెట్టి భవాని గారికి చెల్లించుటకుగాను పరిశీలనార్ధము ఉంచడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది:22-06-2019న జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/-లు మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/-లు వెరసి మొత్తము రూ.2,15,000/-లను (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) శ్రీమతి కొప్పిశెట్టి భవాని, భర్త లేటు కొప్పిశెట్టి శివ కుమార్, టైమ్ స్కేల్ యన్.యమ్.ఆర్.., గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(C5-115467/2021 -- E.No.18458)

8/141- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-09-2022 నుండి ది.30-09-2022వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.
నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**ది.22-10-2022 వ తేదీ శనివారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

9/142- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా.కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు కృష్ణానది లోని నీరు వర్షాకాలంలో మరియు వరద వచ్చినప్పుడు నీటిలో టర్బిడిటి ఎక్కువ వుండటం జరుగుతున్నది. నీటి లోని టర్బిడిటి తగ్గించటానికి హెడ్ వాటర్ వర్క్స్ నందు గల ఐదు ఫిల్టరేషన్ ప్లాంట్స్ (5 యం.జి.డి, క్రొత్త 5 యం.జి.డి, 8 యం.జి.డి, 11 యం.జి.డి మరియు 16 యం.జి.డి) మొత్తము సామర్థ్యము 45 యం.జి.డి కి ఆలమ్ ను వినియోగించి టర్బిడిటిని తొలగించుట జరుగుచున్నది. దీనివలన నీటి లోని టర్బిడిటి సుమారుగా 80 NTU నుండి 100 NTU వరకు ఉండవచ్చును మరియు ఆలమ్ వినియోగము రోజుకు 5 M.T నుండి 8 M.T వరకు నీటి లోని టర్బిడిటికి తగ్గట్టుగా వినియోగించవలసి యున్నది. ప్రస్తుతము 150 M.T ఆలమ్ స్టాక్ వున్నది. ప్రస్తుతము వున్న టర్బిడిటికి తగ్గటుగా దీనిని 30 రోజులు వరకు వాడవచ్చును. ఇది కాకుండా అదనంగా 288 M.T ఆలమ్ హెడ్ వాటర్ వర్క్స్ నందు గల ఐదు ఫిల్టరేషన్ ప్లాంట్స్ కు రాబోవు కాలమునకు అవసరమగును.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు అవసరమై యున్న 288 మెట్రిక్ టన్నుల ఆలమ్ (పటిక) కొనుగోలు చేయు నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.39,90,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2022-23 జనరల్ బడ్జెట్ O/M వాటర్ సప్లై నందు చేపట్టుటకు స్థాయి సంఘము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ6-118280/2022)

10/143- విజయవాడ నగరపాలక సంస్థ, జె.యన్.యన్.యు.ఆర్.యం. పధకము కింద ఆటోనగర్ నందు రూ.8.2 కోట్ల అంచనాతో 10 MLD సామర్థ్యము గల సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించడమైనది. ఈ ప్లాంట్ నిర్మాణము థర్మాక్స్ లిమిటెడ్, పూణే వారిచే 2018 డిసెంబర్ కు ప్లాంట్ నిర్మాణము పూర్తి చేయబడినది. ఈ ప్లాంట్ నిర్వహణకు సంబంధించి M/s. SGS Enviro ఇంజనీర్స్, రాజమండ్రి వారి కాలపరిమితి ది.30-11-2022తో ముగుస్తున్న దృష్ట్యా సదరు ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు నగరపాలక సంస్థ చేపట్టవలసియున్నది.

ఈ పరిస్థితులలో 12 నెలల పాటు పైన తెలిపిన 10 MLD సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు నిర్వహణ ను 'e-procurement' టెండర్ ప్రక్రియ ద్వారా అనుభవము గల ఏజెన్సీతో నిర్వహించుటకు ప్రతిపాదనలు చేయడమైనది. ఈ 12 నెలల నిర్వహణకు అవసరమగు సిబ్బంది జీత భత్యములు, కెమికల్స్ మరియు ఇతర సామగ్రితో కలుపుకొని రూ.34,80,000/- లుగా అంచనాలు తయారు చేయడమైనది.

కావున, ఆటోనగర్ నందలి కొత్త 10 MLD సామర్థ్యము గల సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ది.01-12-2022 నుండి 12 నెలల పాటు కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు అనుగుణముగా నిర్వహణకు అవసరమగు ఖర్చు రూ.34,80,000/- లకు తయారు చేసిన అంచనా ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(Rc.E3-119115/2022)

11/144- విజయవాడ నగరం లోని Central Constituency (Zone - 4) నందు 11.70 Acres విస్తీర్ణంలో JNNURM నిధులతో 40&20 MLD అజిత్ సింగ్ నగర్ STP 2012 లో నిర్మించి మరియు 100KW Solar Plant and Greenery కలిగి నిర్వహణలో ఉన్నవి. నగరం లోని Central Constituency నందు వివిధ Division ల నుంచి వచ్చిన Sewage ను ఈ STP శుద్ధి చేయుచున్నది.

అక్కడ వున్న Electrical and Mechanical equipment మరియు Solar Plant యొక్క సంరక్షణ కొరకు ఉన్నత అధికారుల ఆదేశాల మేర COMPOUND WALL నిర్మించుటకు అంచనాలు తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో నిర్మించుటకు ప్రతిపాదనలను స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

పైన తెలుపబడిన అంశముల దృష్ట్యా ప్రహరీ గోడ పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ప్రహరీ గోడ నిర్మాణపు పనిని చేయుటకుగానూ [Construction of Compound wall at Ajith Singh Nagar 20MLD & 40MLD West side Road (Railway track side)] తయారు చేసిన అంచనా వ్యయము రూ.39.90 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు పరిపాలన అమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.E9 – 118969/2022)

12/145- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 29వ డివిజన్ నందు, మధురానగర్ లోని రామాలయం వీధిలో వి.యమ్.సి సాధారణ నిధుల నుండి అండర్ గ్రౌండు డ్రైనేజీ లైను వేయుట వలన రామాలయం వీధి రోడ్డు బాగా పాడై ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందికరముగా ఉన్నందున స్థానిక ప్రజల ఫిర్యాదుపై విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు మరియు 29వ డివిజన్ కార్పోరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ కొంగితల లక్ష్మీపతి గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ దిగువ తెలిపిన పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.28.00 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Restoration of CC road in Ramalayam street in Madhura Nagar 29th Division. | 28.00 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్థాయి సంఘంవారి ముందుంచడమైనది.

(Rc.No.E11-119173/2022)

13/146- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 29వ డివిజన్ నందు, మధురానగర్ లోని రామాలయం వీధిలో వి.యమ్.సి సాధారణ నిధుల నుండి అండర్ గ్రౌండు డ్రైనేజీ లైను వేయుట వలన రామాలయం వీధి రోడ్డు బాగా పాడై ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందికరముగా ఉన్నందున స్థానిక ప్రజల ఫిర్యాదుపై విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు మరియు 29వ డివిజన్ కార్పోరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ కొంగితల లక్ష్మీపతి గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ దిగువ తెలిపిన పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.30.00 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Restoration of CC road in kedhar in Madhura Nagar 29th Division. | 30.00 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.No.E11- 119174/2022)

14/147- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 63వ డివిజన్ నందు ఉడా కాలనీ లోని EWS 6వ రోడ్డు మరియు క్రాస్ రోడ్లు పూర్తిగా పాడై ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందికరముగా ఉన్నందున స్థానిక ప్రజల ఫిర్యాదుపై విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు. ఈ ప్రాంతంలో తారు రోడ్లు సుమారు 20 సంవత్సరముల క్రితం వేయబడినవి. అధిక వర్షముల వలన మరియు పెరిగిన వాహనముల రద్దీ దృష్ట్యా చాలా చోట్ల గుంతలు పడి పూర్తిగా పాడై ఉన్నవి.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.49.50 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing CC Roads to EWS-6th line and Cross Roads at UDA Colony in 63rd division. | 49.50 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-119176/2022)

15/148- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 63వ డివిజన్ నందు ఉడా కాలనీ లోని EWS 4వ, 5వ రోడ్డు మరియు క్రాస్ రోడ్లు పూర్తిగా పాడై ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందికరముగా ఉన్నందున స్థానిక ప్రజల ఫిర్యాదుపై విజయవాడ మధ్య నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులైన శ్రీ మల్లాది విష్ణువర్ధన్ గారు సదరు రోడ్లను అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు. ఈ ప్రాంతంలో తారు రోడ్లు సుమారు 20 సంవత్సరముల క్రితం వేయబడినవి. అధిక వర్షముల వలన మరియు పెరిగిన వాహనముల రద్దీ దృష్ట్యా చాలా చోట్ల గుంతలు పడి పూర్తిగా పాడై ఉన్నవి.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2022-23 SSR ను అనుసరించి రూ.49.50 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing CC Roads to EWS-4th & 5th line and Cross Roads at UDA Colony in 63rd division. | 49.50 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-119177/2022)

16/149- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రామలింగేశ్వర నగర్ 15వ డివిజన్ నందు VMR రోడ్డు నుండి సాయి రామ్ కట్ పీసెస్ రోడ్డు వరకు ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ పైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్ గారు ఎగ్జిక్యూటివ్ అధికారి గారిని కోరియున్నారు. ప్రస్తుతం VMR రోడ్డు నుండి సాయి రామ్ కట్ పీసెస్ రోడ్డులో ఉన్నటువంటి డ్రయిన్స్ యొక్క వెడల్పు 1.20 మీటర్లు మరియు సాయి రామ్ కట్ పీసెస్ రోడ్డు నుండి ఛాంబర్ వరకు ఉన్న డ్రయిన్స్ యొక్క వెడల్పు 2.00 మీటర్లు కాగా కృష్ణానదికి వరద వచ్చినపుడు ఈ అవుట్ ఫాల్ డ్రెయిన్ గుండా బ్యాక్ వాటర్ ఫ్లో అయ్యి సైడ్ డ్రయిన్స్ లోకి వరద నీరు చేరి పరిసర ప్రాంతాలు ముంపునకు గురి అవుతున్నాయి మరియు చిన్న పిల్లలు ఆటలు ఆడుతూ డ్రయిన్ లో పడిపోతున్నారు అని డిప్యూటీ మేయర్ గారు లెటర్ లో పేర్కొన్నారు. కావున డిప్యూటీ మేయర్ గారు ఇచ్చిన లెటర్ ఆధారంగా అవుట్‌ఫాల్ డ్రెయిన్ పైన గ్రిల్ ఏర్పాటు చేయుటకు వెంటనే ప్రతిపాదన సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించారు.

ఇందు నిమిత్తము ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశములను అనుసరించి అవుట్‌ఫాల్ డ్రెయిన్ పైన గ్రిల్ ఏర్పాటుకు గాను అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing Iron Grills on top of the Out Fall Drain from VMR road to Sai Ram Cut pieces road in Ramalingeswara nagar Division No.15. | 24.84 |
| | **Total** | **24.84** |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.24.84 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-119116/2022)

17/150- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 విభాగము నందు 2వ డివిజన్ శ్రీలంక కొండ దేరంగుల వారి వీధి కొండ ప్రాంతము నందు మెట్లు లాండింగ్ మరియు డ్రెయిన్స్ బాగా దెబ్బతిన్నవి. కొండ ప్రాంతము నకు వెళ్ళే పాదచారులు ఇబ్బంది పడుచున్నారు. డివిజన్ కార్పోరేటర్ గారు సదరు మెట్లు లాండింగ్ మరియు డ్రెయిన్స్ ను నిర్మాణము చేపట్టవలసినదిగా C.R.No.MC/2021-2022/762,

Dt.18.12.2021న కౌన్సిలు వారిని కోరియున్నారు. సదరు కౌన్సిలు వారు C.R.No.MC/2022-2023/202, Dt.17.08.2022న ఆమోదించియున్నారు. తదుపరి ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ముందుగా స్థలమును పరిశీలించి ఇందు నిమిత్తం ప్రతిపాదనలను తయారు చేయమని అధికారులను అదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారివారు ఆదేశములను అనుసరించి 2వ డివిజన్ శ్రీలంక కొండ దేరంగుల వారి వీధి కొండ ప్రాంతము నందు మెట్లు లాండింగ్ మరియు డ్రెయిన్స్ అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Division | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 2 | Providing Steps, Landings & C.C. Drains to Derangula vari st., in Srilanka reservior hill area in 2nd division. | 34.00 |
| Total | | | 34.00 |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.34.00 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-118556/2022)

18/151- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 పరిధిలో 3వ డివిజన్ లో లూర్దునగర్ ఏరియాలో నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలము వున్నది మరియు లూర్దునగర్ కొండ ప్రాంతములో ఏ విధమైన కమ్యూనిటీ హాలు లేదు.

పైన తెలిపిన ఏరియాలో ఎక్కువగా పేద ప్రజలు ఉండుట వలన 3వ డివిజన్ కార్పోరేటర్ గారు పైన తెలిపిన నగరపాలక సంస్థకు చెందిన లూర్దునగర్ ఏరియాలో వున్న ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలును నిర్మించవలసినదిగా కోరడమైనది.

ఇందు నిమిత్తము ప్రజల అవసరాల దృష్ట్యా ఎగ్జిక్యూటివ్ ఆథారిటీ వారు లూర్దునగర్ ఏరియాలో వున్న ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలు నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశాలు ఇచ్చి యున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ ఆథారిటీ వారి ఆదేశముల ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన లూర్దునగర్ ఏరియాలో వున్న ఖాళీ స్థలములో కమ్యూనిటీ హాలు నిర్మించుటకు అంచనాలు తయారు చేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S.No | Name of the work | Est. Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Community Hall in VMC Vacant site at Lurdu Nagar area in 3rd Division. | 39.98 |
| **Total** | | **39.98** |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పైన తెలుపబడిన పనిని చేయుటకు గాను అంచనా వ్యయము రూ.39.98 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-119121/2022)

19/152- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న రామలింగేశ్వర నగర్ 15వ డివిజన్ నందు ఉన్న రఘు రోడ్డు నుండి సాయి రామ్ కట్ పీసెస్ రోడ్డు వరకు ఉన్న అవుట్ ఫాల్ డ్రైన్ పైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్ గారు ఎగ్జిక్యూటివ్ అధికారి గారిని కోరియున్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి డ్రయిన్స్ వెడల్పు 1.20 మీటర్లు కాగా కృష్ణానదికి వరద వచ్చినపుడు ఈ అవుట్ ఫాల్ డ్రైయిన్ గుండా బ్యాక్ వాటర్ ఫ్లో అయ్యి సైడ్ డ్రయిన్స్ లోకి వరద నీరు చేరి పరిసర ప్రాంతాలు ముంపునకు గురి అవుతున్నాయి మరియు చిన్న పిల్లలు ఆటలు ఆడుతూ డ్రయిన్ లో పడిపోతున్నారు అని డిప్యూటీ మేయర్ గారు లెటర్ లో పేర్కొన్నారు. కావున డిప్యూటీ మేయర్ గారు ఇచ్చిన లెటర్ ఆధారంగా అవుట్‌ఫాల్ డ్రైయిన్ పైన గ్రిల్ ఏర్పాటు చేయుటకు వెంటనే ప్రతిపాదన సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించారు.

ఇందు నిమిత్తము ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశములను అనుసరించి అవుట్‌ఫాల్ డ్రైయిన్ పైన గ్రిల్ ఏర్పాటుకు గాను అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing Iron Grills on top of the Out Fall Drain from Raghu road to Sai Ram Cut pieces road in Ramalingeswara nagar Division No.15. | 44.20 |
| | **Total** | **44.20** |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.44.20 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-119122/2022)

20/153- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న రామలింగేశ్వర నగర్ 15వ డివిజన్ నందు ఉన్న రఘు రోడ్డు సబ్ స్టేషన్ పక్కన అందుబాటులో ఉన్న ఖాళీ స్థలంలో రిసోర్స్ పర్సన్ (ఆర్‌పి) కు టాయిలెట్‌లతో కూడిన G+1 భవనాన్ని నిర్మించాలని డిప్యూటీ మేయర్ గారు ఎగ్జిక్యూటివ్ అధికారి గారిని కోరియున్నారు. ఇదే అంశాన్ని డిప్యూటీ మేయర్ గారు కౌన్సిల్ ముందు ఉంచారు మరియు ఆ ఖాళీ స్థలంలో రిసోర్స్ పర్సన్ (ఆర్‌పి) కు టాయిలెట్‌లతో కూడిన G+1 భవనాన్ని నిర్మించటానికి C.R.No.MC/2021-2022/655 తో Dt.18/12/2021న కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదించింది. కావున కౌన్సిల్ తీర్మానం ఆధారంగా టాయిలెట్‌లతో కూడిన G+1 భవనాన్ని నిర్మించటానికి వెంటనే ప్రతిపాదన సిద్ధం చేయాలని ఎగ్జిక్యూటివ్ అధికారి వారు ఆదేశించారు.

ఇందు నిమిత్తము ఎగ్జిక్యూటివ్ అధికారి వారి ఆదేశములను అనుసరించి టాయిలెట్‌లతో కూడిన G+1 భవనాన్ని నిర్మించటానికి గాను అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Construction Of G+1 Building at Raghu Road for Resourse Persons (RPs) in Ramalingeswara Nagar Division No.15. | 40.18 |
| **Total** | | **40.18** |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.40.18 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-119120/2022)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 22-10-2022**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.22-10-2022 శనివారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది. 22-10-2022న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/134 | ధృవపరచడమైనది. |
| 2/135 | ఆమోదించడమైనది. |
| 3/136 | ఆమోదించడమైనది. |
| 4/137 | ర్యాటిఫై చేస్తూ ఎలక్ట్రానిక్ బిల్లింగ్ ద్వారా ప్రవేశ రుసుమును వసూలు చేయుటకు తీర్మానించడమైనది. |
| 5/138 | ఆమోదించడమైనది. |
| 6/139 | ఆమోదించడమైనది. |
| 7/140 | ఆమోదించడమైనది. |
| 8/141 | రికార్డు చేయడమైనది. |
| అదనపు అంశములు | |
| 9/142 | ఆమోదించడమైనది. |
| 10/143 | ఆమోదించడమైనది. |
| 11/144 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 12/145 | ఆమోదించడమైనది. |
| 13/146 | ఆమోదించడమైనది. |
| 14/147 | ఆమోదించడమైనది. |
| 15/148 | ఆమోదించడమైనది. |
| 16/149 | ఆమోదించడమైనది. |
| 17/150 | ఆమోదించడమైనది. |
| 18/151 | ఆమోదించడమైనది. |
| 19/152 | ఆమోదించడమైనది. |
| 20/153 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

22-10-2022

**ఎంజెండా లోని 8/141 వ అంశమునకు అనుబంధము:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.-01-9-2022 నుండి 30-09-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 01-09-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-09-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 40,83,29,997 | 18,44,79,241 | 59,28,09,238 | 19,18,60,412 | 40,09,48,826 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,34,28,481 | 69,97,954 | 5,04,26,435 | 22,13,305 | 4,82,13,130 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 10,34,96,083 | 29,31,89,294 | 39,66,85,377 | 9,93,02,042 | 29,73,83,335 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 34,49,82,468 | 0 | 34,49,82,468 | 1,79,14,086 | 32,70,68,382 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 159,41,89,279 | 0 | 159,41,89,279 | 3,74,13,553 | 155,67,75,726 |
| 6 | **ఇతర ఫండ్స్** | 0 | 0 | 0 | 0 | 0 |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,36,822 | 2,973 | 4,39,795 | 0 | 4,39,795 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,39,341 | 2,990 | 4,42,331 | 0 | 4,42,331 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 31,55,973 | 21,478 | 31,77,451 | 0 | 31,77,451 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,59,020 | 0 | 2,59,020 | 0 | 2,59,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,06,05,720 | 72,177 | 1,06,77,897 | 0 | 1,06,77,897 |
| 6 | రే (RAY) | 1,12,38,717 | 76,485 | 1,13,15,202 | 0 | 1,13,15,202 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 17,624 | 0 | 17,624 | 0 | 17,624 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 40,59,370 | 5,34,000 | 45,93,370 | 0 | 45,93,370 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.-01-9-2022 నుండి 30-09-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 01-09-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30-09-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,29,769 | 1,564 | 2,31,333 | 0 | 2,31,333 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 36,60,407 | 0 | 36,60,407 | 0 | 36,60,407 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | కాలుష్య నియంత్రణ మండలి (PCB) | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 1,02,51,960 | 0 | 1,02,51,960 | 44,19,293 | 58,32,667 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 39,46,000 | 0 | 39,46,000 | 0 | 39,46,000 |

| 1-9-2022 నుండి 30-09-2022 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.సెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 17,39,39,653 |
| 2 | ఇతర పన్నులు | 4,36,26,196 |
| 3 | వృత్తి పన్ను | 1,43,28,379 |
| 4 | డి.పి. యం.ఎస్ | 1,48,01,452 |
| 5 | ఇతరములు (Transfer Duty) | 23,09,72,855 |
| | **మొత్తం** | **47,76,68,535** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 10,00,52,128 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 19,15,925 |
| 3 | జీత భత్యములు | 1,09,17,518 |
| 4 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 21,83,709 |
| 5 | ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 3,27,852 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 41,76,763 |
| 7 | వాహనముల అద్దె చెల్లింపులు | 5,99,149 |
| 8 | వెహికల్ స్పేర్ పార్ట్స్ & మర్మత్తులు | 52,50,557 |
| 9 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,95,000 |
| 10 | అక్కౌంట్స్ సెక్షన్ "సీ" బిల్లులు | 59,173 |
| 11 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 33,95,313 |
| 12 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 10,74,054 |
| 13 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 41,524 |
| 14 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 19,32,860 |
| 15 | విద్యా శాఖ "సీ" బిల్లులు | 74,93,472 |
| 16 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 27,093 |
| 17 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,18,926 |
| 18 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 27,78,100 |
| 19 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,21,800 |
| 20 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 90,000 |
| 21 | "సి" సెక్షన్ "సీ" బిల్లులు | 2,240 |
| 22 | ఆర్. ఎఫ్.ఓ "సీ" బిల్లులు | 4,400 |
| 23 | టెలిఫోన్ బిల్లులు | 5,81,496 |
| 24 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 25 | విద్యా వాలెంటీ ర్ల వేతనములు | 64,000 |
| 26 | గౌరవ వేతనము | 4,36,800 |
| 27 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,92,97,340 |
| 28 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 8,20,227 |
| 29 | పెట్రోల్ కొనుగోలు | 10,62,047 |
| 30 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 8,73,214 |
| 31 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 21,60,732 |
| 32 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 2,33,98,000 |
| | **మొత్తం** | **19,18,60,412** |

22-10-2022

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో September, 2022 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ ) |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 9,93,02,042 |
| | **మొత్తము** | **9,93,02,042** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ, 20/10/22
విజయవాడ నగరపాలక సంస్థ.

20/10/22
M3